ChimataMusic.com

# మల్లెలుపూసే.. వెన్నెల కాసే.. ఈరేయి హాయిగా!!

**చిత్రం: ఇంటింటి రామాయణం (1979)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రాజన్-నాగేంద్ర**

---

**పల్లవి:**

మల్లెలుపూసే.. వెన్నెల కాసే.. ఈరేయి హాయిగా!!

మల్లెలుపూసే.. వెన్నెల కాసే.. ఈరేయి హాయిగా..
మల్లెలుపూసే.. వెన్నెల కాసే.. ఈరేయి హాయిగా..
మమతలు వేయిగ పెనవేయి నన్ను తీయగా!!

మల్లెలుపూసే.. వెన్నెల కాసే.. ఈరేయి హాయిగా..

**చరణం 1:**

ముసిముసి నవ్వులలో.. గుసగుస లాడినవే.. నా తొలిమోజులే నీ విరజాజులై..
ముసిముసి నవ్వులలో.. గుసగుస లాడినవే.. నా తొలిమోజులే నీ విరజాజులై!!

మిసమిస వన్నెలలో.. మిల మిల మన్నవిలే.. నీ బిగికౌగిలిలో జాబిలి రాత్రులే..
కాటుకలంటుకున్న కౌగిలింతలెంత వింతలే!!

మనసులు పాడే.. మంతనమాడే.. ఈ పూట జంటగా..

మమతలు వేయిగ పెనవేయి నన్ను తీయగా॥

మల్లెలుపూసే.. వెన్నెల కాసే.. ఈరేయి హాయిగా..

**<u>చరణం 2:</u>**

ఆహ్.. ఆ అ ఆ..

ఆహ్.. హ్..

ఆ అ ఆ.. ఆ ఆ ఆ..

తొలకరి కోరికలే.. తొందర చేసినవే.. ఈ విరిశయ్యకే ఆవిరి తీరగా..

తొలకరి కోరికలే.. తొందర చేసినవే.. ఈ విరిశయ్యకే ఆవిరి తీరగా॥

సొగసరి కానుకలే.. సొద పెడుతున్నవిలే.. ఏ తెరచాటునో ఆ చెర వీడగా..

అందిన పొందులోనె అందలేని విందులీయవే॥

కలలిక పండే.. కలయిక నేడే.. కావాలి వేయిగా..

మమతలు వేయిగ పెనవేయి నన్ను తీయగా॥

మల్లెలుపూసే.. వెన్నెల కాసే.. ఈరేయి హాయిగా..

మమతలు వేయిగ పెనవేయి నన్ను తీయగా..

మల్లెలుపూసే.. వెన్నెల కాసే.. ఈరేయి హాయిగా॥